Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 120
సంచిక : 240
పేజీలు : 3
బుధవారం, మే 13, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

## ఎదురెదురుగా ఢీకొన్న లారీలు



**-ఇద్దరు సజీవ దహనం**

**టీ మీడియా, మే 12, తిరుమలాయపాలెం :** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని మేకలతండా వద్ద ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఓ లారీలో బొగ్గు లోడు ఉండడంతో మంటలు చెలరేగి ఓ లారీ డ్రైవర్ తో పాటు మరో వ్యక్తి సజీవ దహనం అయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. నిలిచిపోయిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# సాంబశివరావు వర్సెస్ మహేష్

**• సమావేశంలో వార్డు సభ్యుల మధ్య వాగ్వాదం**

**• సమస్యలు చర్చించకుండానే ముగింపు**

## కురవి పంచాయతీలో వార్డు సభ్యుల మధ్య ఉద్రిక్తత



**టీ మీడియా, మే 12, కురవి:**కురవి మండలంలోని కొరివి మేజర్ గ్రామపంచాయతీ కమిటీ సమావేశం మంగళవారం సర్పంచ్ బాదావత్ లక్ష్మీరాజు నాయక్ అధ్యక్షతన నిర్వహించబడింది. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎజెండాలో ఉన్న అంశాలను వార్డు సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం సభ్యుల అభిప్రాయాలను కోరారు.ఈ సందర్భంగా గతంలో స్పెషల్ ఆఫీసర్ పాలనలో జరిగిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులపై ఏకపక్షంగా తీర్మానాలు చేయకూడదని వార్డు సభ్యుడు నూతక్కి సాంబశివరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. సమావేశం వాయిదా వేసినట్లు చెప్పి తిరిగి తీర్మానాలు చేయడం సరైంది కాదని ఆయన ప్రశ్నించారు. రూ.50 వేలకుపైగా ఉన్న పనులకు తప్పనిసరిగా టెండర్లు పిలవాలని డిమాండ్ చేశారు.దీనిపై స్పందించిన వార్డు సభ్యుడు నద్దునూరి మహేష్, మెజార్టీ సభ్యుల ఆమోదంతో తీసుకున్న తీర్మానాలు చెల్లుబాటు అవుతాయని, వ్యతిరేక అభిప్రాయాలు అవసరం లేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో నూతక్కి సాంబశివరావు, నద్దునూరి మహేష్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇద్దరూ ఒకరిపై ఒకరు ఆగ్రహంతో ఎదురెదురుగా నిలబడటంతో సమావేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో కమిటీ సమావేశం రసాభాసగా మారింది.ఇక చెత్త సిబ్బంది పనిచేసిన ఫోటోలతో పాటు గ్రామపంచాయతీ ఆదాయ-వ్యయ వివరాలను కూడా వాట్సాప్ గ్రూపుల్లో ఉంచాలని సభ్యులు సూచించారు.747 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అంశంపై కొంతమంది విలేకరులు తీర్మానం చేయాలని కోరగా, నిబంధనల మేరకు గ్రామపంచాయతీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని ఉపసర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు తెలిపారు.అలాగే, ఏప్రిల్ నెలకు సంబంధించిన నగదు నిల్వ వివరాలనే సమావేశంలో వెల్లడించారని, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి హయాంలో జరిగిన ఆదాయ-



వ్యయాలు, ప్రస్తుత సర్పంచ్ పదవీకాలానికి సంబంధించిన పూర్తి వివరాలను కమిటీ ముందు ఉంచాలని సభ్యుడు దైద భద్రయ్య డిమాండ్ చేశారు.

సీసీ కెమెరాల కొనుగోలు విషయాన్ని వార్డు సభ్యులకు తెలియజేయలేదని సభ్యుడు బాదే వీరభద్రం ఆరోపించారు. దీనికి మద్దతుగా మరికొందరు సభ్యులు కూడా తమకు సమాచారం ఇవ్వలేదని తెలిపారు. అయితే ఉపసర్పంచ్ స్పందిస్తూ, సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి వార్డు సభ్యులను ఆహ్వానించామని చెప్పారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు, వార్డు సభ్యులు నద్దునూరి మహేష్, ఆమేడ మల్లికార్జున్, రాగం వీరభద్రం, తేజావత్ ప్రమోద్, నూతక్కి సాంబశివరావు, దైద భద్రయ్య, బాదే వీరభద్రం, కొంపెల్లి రమ తదితరులు పాల్గొన్నారు.



## సోలార్ విలేజ్ గా అభివృద్ధి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**టీ మీడియా, మే 12, రఘునాథపాలెం:** జిల్లాలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా రఘునాథపాలెం గ్రామాన్ని సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థ కలిగిన పైలట్ గ్రామంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.రఘునాథపాలెం గ్రామంలో అమలవుతున్న సోలార్ మోడల్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ రూఫ్‌టాప్‌ల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో మొత్తం 1081 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని, వారిలో 821 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 110 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు పూర్తయిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రఘునాథపాలెంను భవిష్యత్తులో "సోలార్ విలేజ్"గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి ఇంటికి కనీసం 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే

మిగతా 3లో

## వైఫల్యం నుండే విజయం మొదలు

2లో...





## పిల్ల కాల్వలు వెళ్లకుండా నిలుపుదల చేయాలి

### వేపలగడ్డ గిరిజన రైతుల వినతి

**టీ మీడియా, మే 12, బూర్గంపహాడ్ :** పీసా చట్టం, గ్రామసభ తీర్మానం లేకుండా తమ భూముల మీదుగా సీతారామ ప్రాజెక్టు పిల్ల కాల్వలు తీసేందుకు సర్వే నిర్వహించడం పట్ల బూర్గంపహాడ్ మండల పరిధిలోని వేపలగడ్డ గిరిజన రైతులు ఆదివాసీ మండల నాయకుడు మెండి భాస్కర్‌తో కలిసి మంగళవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో పీఓ రాహుల్, ఆర్డీఓ, బూర్గంపహాడ్ తాసిల్దార్ కేఆర్‌కే ప్రసాద్‌ను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన పిల్ల కాల్వలు తమ భూముల మీదుగా వెళ్లనీయకుండా నిలుపుదల చేసి న్యాయం చేయాలని ఆ వినతిలో అధికారులను కోరారు. జనవరి 2026 నుంచి రైతులకు ఎలాంటి సమాచారం, పీసా చట్టం, గ్రామసభ తీర్మానం లేకుండా సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి పిల్ల కాల్వలు తీయడానికి గ్రామంలో భూముల సర్వే నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికే తమకు ఉన్న భూమిలో కొంత మేరకు సీతారామ ప్రాజెక్టు కాలువ, కిన్నెరసాని కాలువల కోసం ఇచ్చామని, ఇప్పుడు ఎకరం, అరెకరం మాత్రమే కలిగి ఉన్న భూముల్లో పిల్ల కాలువలు అవసరం లేదని, దీనివల్ల తమ భూములకు నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సర్వేను నిలిపివేసి భూములు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. దీనికి ఐటీడీఏ పీఓ స్పందించి గ్రామంలో పీసీ చట్టం, గ్రామ సభ నిర్వహించి గిరిజన రైతుల భూములు నష్ట పోకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



## ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు

### ఇద్దరి పరిస్థితి విషమం, ముగ్గురికి గాయాలు

**టీ మీడియా, మే 12, బూర్గంపహాడ్ :** హనుమాన్ జయంతి నేపథ్యంలో దైవ దర్శనం కోసం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వెళ్లి తిరిగి వెళ్తుండగా బూర్గంపహాడ్ మండలం సారపాక వద్ద జామాయిల్ కర్రలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి కారు ఢీకొట్టిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా నంగనూర్ మండలం వెంకటాపూర్‌కు చెందిన పులిగిళ్ల లింగప్రసాద్, నక్కా కుమార్‌యాదవ్, బొమ్మిడి శ్రీనివాసరెడ్డి, నాయిని సంపత్‌రెడ్డి, చంద్రశేఖర్ కారులో భద్రాచలం దేవాలయానికి వెళ్లారు. వీరంతా దీక్ష తీసుకుని ఉండడంతో దర్శనం అనంతరం దీక్షలు విరమించి తిరుగు ప్రయాణంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లే క్రమంలో బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ వెస్ట్ గేట్ సమీపంలో ఎదురుగా జామాయిల్ కర్ర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ మలుపు తిరుగుతుండగా వెనుక నుండి కారు ఢీకొట్టింది.ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న మెకానిక్‌గా జీవనం సాగిస్తున్న పులిగిళ్ల లింగప్రసాద్, ఎ.చంద్రశేఖర్‌కు తీవ్ర గాయాలు కాగా మిగిలిన ముగ్గురు న్యాయవాదిగా పనిచేస్తున్న నక్కా కుమార్ యాదవ్, బైక్ మెకానిక్ బొమ్మిడి శ్రీనివాసరెడ్డి, నాయిని సంపత్‌రెడ్డికి గాయాలయ్యాయి. వీరిని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా లింగప్రసాద్, చంద్రశేఖర్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని, అకస్మాత్తుగా మలుపు తిప్పడంతో వెనుక నుండి వచ్చే వాహనం ఢీకొట్టి ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

## నేడు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



### -హాజరుకానున్న మంత్రి పొంగులేటి

**టీ మీడియా, మే 12, ఖమ్మం :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఆధ్యాత్మిక శోభతో పునీతమైంది. శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రతి ఇంటి నుంచి మహిళలు జల బిందెలతో తరలివచ్చి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. పాలాభిషేకాలు, నదీ స్నానాలు, గ్రామ ఊరేగింపుతో డివిజన్ అంతా భక్తిపారవశ్యంలో మునిగిపోయింది.

**- నేడు పుణ్యఘట్టం..**

బుధవారం ఉదయం 9 గంటల 24 నిమిషాలకు వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున పెద్దమ్మ తల్లి, పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల విగ్రహ ప్రతిష్ఠాపన కన్నులపండువగా జరగనుంది. ఈ చారిత్రక వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. యంత్రస్థాపన, ప్రాణప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరికీ మహా అన్నదానం ఏర్పాటు చేశారు.ఖమ్మం : ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఆధ్యాత్మిక శోభతో పునీతమైంది. శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రతి ఇంటి నుంచి మహిళలు జల బిందెలతో తరలివచ్చి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. పాలాభిషేకాలు, నదీ స్నానాలు, గ్రామ ఊరేగింపుతో డివిజన్ అంతా భక్తిపారవశ్యంలో మునిగిపోయింది.

**- నేడు పుణ్యఘట్టం..**

బుధవారం ఉదయం 9 గంటల 24 నిమిషాలకు వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున పెద్దమ్మ తల్లి, పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల విగ్రహ ప్రతిష్ఠాపన కన్నులపండువగా జరగనుంది. ఈ చారిత్రక వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. యంత్రస్థాపన, ప్రాణప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరికీ మహా అన్నదానం ఏర్పాటు చేశారు.

# వైఫల్యం నుండే విజయం మొదలు




### -డీఈఓ బి.నాగలక్ష్మి

**టీ మీడియా, మే 12, పాల్వంచ :** పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని విద్యార్థులు బాధ పడవద్దని, ఫెయిల్యూర్ నుంచే సక్సెస్ సాధించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి అన్నారు. పాల్వంచలోని బొల్లూరుగూడెం ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని (రెమెడియల్ క్యాంప్) మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాల్వంచ పట్టణ, మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 109 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలో ఫెయిల్ అయ్యారని, వారికోసం ప్రభుత్వం 12వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు (రెమెడియల్ క్యాంపు) ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆయా సబ్జెక్టులో ఫెయిల్ అయిన విద్యార్థులు క్రమం తప్పకుండా శిక్షణ తరగతులకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని తిరిగి మళ్లీ పరీక్షలు రాసి పాసై రెగ్యులర్ విద్యార్థులు మాదిరిగా తిరిగి ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. ఫెయిల్ అయ్యామని బాధపడుతూ ఇంట్లోనే కూర్చొకుండా ఇప్పుడు వచ్చిన ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు అంతా కూడా పేద తరగతికి చెందినవారు అయినందువల్ల తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను అడియాశలు చేయకుండా ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ.శ్రీరామ్మూర్తి, నోడల్ అధికారి బి.ప్రకాశరావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు సునందిని, కుమారి, మంగమ్మ, పద్మలత, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రతి గింజా కొనాల్సిందే"

## అంటూ రహదారిపై బైఠాయింపు

**టీ మీడియా, మే 12, కొణిజర్ల :**మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో అధికారుల తీరుపై రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్దిరోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద రోజుకు కొంత మొత్తంలో మాత్రమే స్టాక్ సేకరిస్తూ, మిగిలిన వారిని నిరీక్షించేలా చేయడంపై రైతులను ఆగ్రహానికి గురిచేస్తుంది. మంగళవారం, "వచ్చిన స్టాక్ పూర్తయింది, ఉన్న వరకు ఆన్‌లైన్ చేశాం" అని అధికారులు సమాధానం చెప్పడంతో రైతుల సహనం నశించింది.అప్పుడే స్టాక్ ఎలా ముగుస్తుందని ప్రశ్నిస్తూ, పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ప్రధాన రహదారిపైకి చేరుకున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడ్డప్పటికీ, తమ ఆవేదన వినేవారే లేరని రైతులు పట్టుబట్టారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సీఈఓ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ అరుణ వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను విన్నారు.స్టాక్ పరిమితిని పెంచేలా మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులతో మాట్లాడతామని అధికారులు హామీ ఇచ్చారు.రిజిస్టర్ చేసుకున్న ప్రతి రైతు నుండి మొక్కజొన్న సేకరిస్తామని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.రైతుల కష్టాన్ని మేము గుర్తిస్తున్నాం. సాంకేతిక కారణాలు,స్టాక్ సమస్యలను వెంటనే పరిష్కరించి, కొనుగోలు ప్రక్రియను పునరుద్ధరిస్తాం అని హామీ ఇచ్చారు. అధికారుల స్పష్టమైన హామీతో రైతులు ప్రస్తుతానికి తమ ఆందోళనను విరమించారు. అయితే, మాట తప్పితే మళ్లీ రోడ్డెక్కుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



## సోలార్ విలేజ్ గా అభివృద్ధి చేయాలి

లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్రామంలోని కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, ఇతర సామూహిక ప్రదేశాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సోలార్ రూఫ్‌టాప్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గ్రామంలో జరుగుతున్న సెన్సస్--2027 కార్యక్రమంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించాలని, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తప్పుడు సమాచారం ఇవ్వవద్దని సూచించారు. జనగణన కారణంగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు ప్రభావితం కావని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 14న ప్రజా దర్బార్



### -ఈఎంసీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి

**టీ మీడియా, మే 12, ఖమ్మం రూరల్ :** ఈ నెల 14వ తేదీన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టివి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ఏదులాపురంలో తొలిసారిగా ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుందన్నారు.తొలి విడతలో క్లస్టర్ వన్ సంబంధించి 15 వార్డుల ప్రజా సమస్యలను తెలుసుకుని వినతులు స్వీకరించి అర్హత కలిగిన వినతులకు అక్కడే పరిష్కారం దొరుకుతుందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం, గృహ జ్యోతి, రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా, రైతు భరోసా, స్త్రీ శక్తి రుణాలు, రోడ్లు, భవనాలు ఇతర సమస్యలు ఉన్నటువంటి ప్రజలు దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఉపాధి కూలి మృతి



**టీ మీడియా, మే 12,ఎర్రుపాలెం :** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సాని కృష్ణ (43) వడదెబ్బకు గురై మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణ రోజువారీ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పనులకు ప్రతిరోజూ హాజరవుతుండేవాడు.ఇటీవల ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో సోమవారం ఉపాధి పనులకు వెళ్లిన కృష్ణ, పని ముగించుకుని ఇంటికి వచ్చిన అనంతరం అస్వస్థతకు గురయ్యాడు. పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులకు సమాచారం అందించినట్లు వారు పేర్కొన్నారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



## మంత్రి తుమ్మల చిత్రపటానికి క్షీరాభిషేకం

**టీ మీడియా, మే 12 ,కూసుమంచి:**40 వసంతాల రాజకీయ ప్రస్థానం పూర్తి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాని కి కూసుమంచి మండలం లోని (ఎర్రగడ్డ తండా) భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ప్రాంగణము లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తుమ్మల అనుచరులు అయిన తాళ్లూరి సృజన్ కుమారు, రామ శ్రీను ఆధ్వర్యంలో తుమ్మల అభిమానుల మధ్య కేకు కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల తన రాజకీయ ప్రస్థానంలో 40 సంవత్సరాల పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కరవు పీడిత ప్రాంతమైన పాలేరు నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలకు భక్త రామదాస్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించి భూములను సస్యశ్యామలం చేసి రైతు పక్షపాతిగా నిలిచిన మంత్రి తుమ్మల మహానుభావుడని తాళ్లూరి సృజన్ కుమారు, రామ శ్రీను, కొనియాడారు అయిందా ఈ కార్యక్రమంలో రామ రజిత ,రామ మనీస్ , బాదావత్ లక్ష్మణ్ నాయక్ తాళ్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల విజయోత్సవ సభ

### -విజయవంతం చేయండి

**టీ మీడియా, మే 12 ,ఖమ్మం :** ఖమ్మం నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అసంఘటితరంగ విభాగాల అధ్యక్షుల సమావేశంలో రేపు జరగబోయే సభ ఖమ్మం జిల్లా అభివృద్ధి కి మకుటం లేని మహా నేత కి కృతజ్ఞత గా జిల్లా ప్రజలు స్వచాందంగా పాల్గొని సభ అందులో భాగ స్వాములను ఐ య న్ టీ యు సి మన అదృష్టం అని ఐ య న్ టీ యు సి నుండి 1500 మంది ని సభ కు ఆహ్వానించారుఈ కార్యక్రమంలో ఐ య న్ టీ యు సిమిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు తలారి రాములు ఐ య న్ టీ యు సి మోటార్ రంగం అధ్యక్షులు పాల్వంచ కృష్ణ సివిల్ సప్లైఫ్ సి ఐ సంఘం అధ్యక్షులు మెదెబోయిన రవి , అగ్రికల్చర్ మార్కెట్ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల జిల్లా అధ్యక్షులు ఫజల్ మహమ్మద్, జిల్లా సెక్రటరీ రమణ , బొడ్డు సైదులు , వీరేందర్ రెడ్డి , బాలకృష్ణ , జోగారావు తదితరులు పాల్గొన్నారు.





## వీరభద్రుని సన్నిధిలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి

**టీమీడియా, మే 12, కురవి:**కురవి శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ విప్ డా. జాటోత్ రామచంద్ర నాయక్ మంగళవారం సందర్శించారు.ఆలయ ప్రధాన అర్చకులు పెనుగొండ అనిల్ కుమార్, అర్చక బృందం, ఆలయ ఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజల అనంతరం ఆలయ ఈవో సత్యనారాయణ ప్రసాదాలను అందజేయగా, అర్చక బృందం రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి స్వామివారి చిత్రపటాన్ని అందించారు.మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నలు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు రాజ్యసభ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా కొరివి వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.50 కోట్లు నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, బుర్ర సమ్మయ్య, దూది కట్ల సారయ్య, కలగూర నాగరాజు, పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, మండల ప్రధాన కార్యదర్శి అవేరా మోహన్ రావు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొర్ని అనిల్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు లాలా తదితర సీనియర్ నాయకులు, కొరవి మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## పంట మార్పిడితో ఎన్నో ప్రయోజనాలు

### -రైతు ముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమం

**టీ మీడియా,మే12,సింగరేణి(కారేపల్లి):**పంట మార్పిడితో రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వైరా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత డాక్టర్ వి.చైతన్య అన్నారు.మంగళవారం సింగరేణి మండలం అప్పాయిగూడెంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేతలు" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ పంట మార్పిడి ద్వారా నేలలో పోషకాల సమతుల్యత కొనసాగడంతోపాటుతగినమోతాదులోఎరువులవినియోగంజరుగుతుందన్నారు.రైతులు ప్రభుత్వం సూచించిన వరి వంగడాలను మాత్రమే సాగు చేయాలని సూచించారు.అలా చేస్తే మంచి దిగుబడులు రావడంతో పాటు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు.సేంద్రియ విధానంలో పంటలసాగుచేయడంపర్యావరణానికిఎంతోమేలుచేస్తుందనిపేర్కొన్నారు.అధికంగా యూరియా వినియోగించడం మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, యూరియా వాడకాన్ని తగ్గించి పంట పెట్టుబడులను కూడా నియంత్రించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఏఈవోలు షేక్ మున్నీ, బానోత్ మహేష్, ఎం. చంద్రకళ, బీ.నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథపల్లి జీపీ దుకాణాల అద్దెకు వేలం

**టీ మీడియా,మే12,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌లో ఉన్న దుకాణ సముదాయాలకు బుధవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఇస్లావత్ రాజు, కార్యదర్శి నాగలక్ష్మి తెలిపారు.మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని మూడు షాపింగ్ కాంప్లెక్స్‌లను వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బుధవారం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగే వేలంపాటలో పాల్గొని దుకాణ సముదాయాలను అద్దెకు పొందాలని కోరారు.ఈ వేలంపాటలకు డీపీవో రాంబాబు, ఇంచార్జ్ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ హాజరవుతారని తెలిపారు.





## తేజావత్ సక్రి మృతికి సిపిఎం నాయకుల నివాళి

**టీ మీడియా,మే12,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాణిక్యారం గుడితండా గ్రామానికి చెందిన తేజావత్ సక్రి అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం కుటుంబ సభ్యులు ఆమె దశదిన కర్మలను నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె. నరేంద్రలు పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేజావత్ సక్రి నిరుపేద కుటుంబంగా ఉన్న భర్త కష్టసుఖాల్లో భాగస్వామ్యం వహించింది గ్రామ ప్రజలతో ఆప్యాయతతో కలిగి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జా రామారావు, పోతర్ల నాగేశ్వరరావు, భూక్య రమేష్, భూక్య సాయి, మృతురాలి భర్త సామ్య నాయక్, కుమారులు పుల్లయ్య, రాంబాబు, ఉపేందర్, రవి, గ్రామ సర్పంచ్ భూక్య వాచ్య పద్మ, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## మున్సిపాలిటీలు ఆర్థికంగా నిలవాలి

### ఆర్థిక సంఘం చైర్మన్

**టీ మీడియా, మే 12 ,పెబ్బేరు** పెబ్బేరు మున్సిపాలిటి స్థానిక సంస్థల బలోపేతం నిధుల వినియోగంపై స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని. బి రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పిలుపునిచ్చారు .మంగళవారం దక్షిణ తెలంగాణ ప్రాంతీయ స్థానిక సంస్థల సదస్సులో భాగంగా తెలంగాణ రాష్ట్ర 2వ ఆర్థిక సంఘం సమీక్షా సమావేశం రంగారెడ్డి జిల్లాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవిరమేష్ పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మున్సిపాల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, ఖాజా ఆర్ఫుదిన్ హాజరయ్యారు.



## పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**టీ మీడియా, మే12 ,చింతూరు:**తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను చింతూరు మండలంలో నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొహమ్మద్ జమాల్ ఖాన్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. గాజువాక ఎమ్మెల్యేగా ఆయన చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపే చొరవ అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సల్మాన్ రాజు,క్లస్టర్ ఇంచార్జ్ ఒబిలీనేని నర్సింహారావు,కో కాస్టర్ ఇంచార్జ్ రామారావు, మండల ఉప అధ్యక్షులు కట్ట శంకర్,బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల శ్రీరామ మూర్తి, తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.